చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పేట సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్

ఊట్కూర్, ఆగస్టు 9: చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని పేట సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ అన్నారు. జిల్లా న్యాయసేవా సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తండాలో గిరిజనుల హక్కులు, సమస్యలు, భారతదేశంలో గిరిజన జనాభా స్థితిగతులు, సహజ వనరులపై హక్కులు తదితర అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, హిస గురించి వివరించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలంతా తమ హక్కులను నిర్భయంగా పొందగలుగుతారని తెలిపారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఏపీపీ సురేశ్‌తో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కల్పన, కార్యదర్శి రేణుక పాల్గొన్నారు.

రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలి

మక్తల్, ఆగస్టు 9: మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించి, రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని వీడీఎస్‌యూ నాయకులు తాసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ మక్తల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించి, వెంటనే రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. బోర్డులు లేవని, ప్రిన్సిపాల్ కూడా లేరని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అజయ్, నాయకులు నవీన్, గోపి, నరేష్ పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలి

ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు

మహ్మదాబాద్, ఆగస్టు 9: మండలంలోని గ్రామాలన్నీ పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలని మహ్మదాబాద్ ఫారెస్టు రేంజ్ అధికారి మహ్మద్ అబ్దుల్ హై అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే వన మహోత్సవం, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి తాజుద్దీన్, సెక్షన్ అధికారులు సురేందర్, శ్రీనివాసులు, బీట్ అధికారులు హఫీజ్, ఆంజనేయులు, ఉదయేశ్వర్, స్వాతి, అన్నపూర్ణ, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

సినీహీరో మహేశ్‌బాబు అభిమానుల రక్తదానం

మహబూబ్‌నగర్, ఆగస్టు 9: సినీ హీరో మహేశ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏటా రక్తదానం చేస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, ఆయన అభిమానులు ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, గౌరవ అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధు, శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

ఊట్కూర్ ఎస్సైగా కృష్ణంరాజు

ఊట్కూర్, ఆగస్టు 9: ఊట్కూర్ ఎస్సైగా ఎస్.కృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జడ్చర్ల డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో విధులు నిర్వర్తించిన ఆయన బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. అనంతరం జిల్లా ఎస్పీ యోగేశ్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై శ్రీనివాసులు చిన్నపార్లలో భూ తగాదా విషయమై వ్యక్తి దారుణ హత్యకు గురైన సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహించరనే అభియోగంతో సస్పెన్షన్ వేటుపడింది.

మహిళాసంఘాలు ఆర్థికస్వావలంబన సాధించాలి

నవాబ్‌పేట, ఆగస్టు 9: మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక స్వావలంబన సాధించాలని డీఆర్‌డీవో నర్సిములు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించిన పాడిరైతుల అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళాశక్తి పథకం కింద శ్రీనిధి ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 72మంది సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున రుణాలు మంజూరైనట్లు తెలిపారు. ఏపీడీ జోజప్ప, పశువైద్యాధికారి డా.రవిచంద్ర, డీపీఎం హమీద్, ఏపీఎం జీవరత్నం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బాలమణి, కోశాధికారి యశోద పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మరికల్, ఆగస్టు 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నదని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు బోదిగలి శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి

మిడ్జిల్, ఆగస్టు 9: స్వచ్ఛదనం– పచ్చదనం అంశంపై జిల్లా స్థాయిలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో మండలంలోని అయ్యవారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని అఖిల ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గెలుపొందారు. కలెక్టర్ విజేయేందిర బోయి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BANK DD పోయినది
L. ANUSHA D/o L.GANESH, R/o H.No. 44/89/14/0/1, Ram nagar Colony, Wanaparthy, తేది: 04-07-2024న, SBI Bank యొక్క 5,00,000/- (ఐదు లక్షలు) DD తీసుకోవడం జరిగినది. DD No. 674420 గల DD ని బ్యాంక్ నుండి తీసుకొని వస్తుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. మేము DD కొరకు చుట్టు ప్రక్కల ప్రదేశాలలో వెతకడం జరిగినది. కాని దొరకలేదు. ఎవరైన దొరికినవారి క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9494093090

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆదివాసీ బిడ్డలు అన్నిరంగాల్లో రాణించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

ధన్వాడ, ఆగస్టు 9: ఆదివాసీ బిడ్డలు అన్నిరంగాల్లో రాణించాలని, విద్యారంగంలో ప్రతిభ చూపి ఉన్నతంగా ఎదగాలని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ఆమె ధన్వాడ మండలం కొండాపూర్ ఎస్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను సందర్శించి, ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన గిరిజన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అంతకుముందు కొండాపూర్‌లోని ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధుల బారినపడే అవకాశం ఉందని, అందువల్ల ఉద్యోగస్తులు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. కొండాపూర్ ఉన్నత పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బాధ్యతతో విధులు నిర్వహించి డిసెంబర్ వరకు సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించి విద్యాపరంగా ఉన్నతంగా రాణించాలని కోరారు. సమావేశంలో ధన్వాడ తాసీల్దార్ సింధూజ ఎం పీడీవో సాయిప్రకాశ్, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారాం, హెచ్‌ఎం శంకరయ్య, పాల్గొన్నారు.

ధన్వాడ : కొండాపూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

పల్లెల్లో స్వచ్ఛదనంతో నింపేయాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మూసాపేట, ఆగస్టు 9 : గ్రామాలను స్వచ్ఛదనంతో నింపేయాలని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. శుక్రవారం కలెక్టర్ అడ్డాకులలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో తాసీల్దార్ మదన్‌మోహన్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీవో విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఏపీఎం సుధీర్ పాల్గొన్నారు.

పీయూలో మొక్కలు నాటిన కలెక్టర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 9: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనం ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారితో పాటు పలువురికి ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పీయూలో, రాంరెడ్డిగూడెం సాంఘికసంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్, జిల్లా అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా ఫారెస్టు అధికారి సత్యనారాయణ, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చంద్రయ్య, పరీక్షల నిర్వహణ అధికారి డా.రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, పీఆర్వో డా.శేకుంటి రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పీయూలో మొక్కలు నాటుతున్న కలెక్టర్, పీయూ, జిల్లా అధికారులు

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఆగస్టు 9 : ప్రభుత్వ నిర్వహిస్తున్న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో కలెక్టర్ విజయేందిరబోయి మున్సిపాలిటీ పరిధిలోని 3వ, (గోప్లాపూర్)వార్డులో హాజరయ్యారు. శుక్రవారం కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో లేకపోవడం చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ కలెక్టర్‌కు గ్రామ కంఠంలో ఇండ్లను నిర్మిస్తున్నందునా ఆన్‌లైన్‌లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు రావడం లేదని దృష్టికి తెచ్చారు. తాసీల్దార్‌తో మాట్లాడుతానని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ శంకర్‌నాయక్, సీహెచ్‌వో అయూబ్‌ఖాన్, వార్డు ఆఫీసర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ క్యాడెట్స్ మార్చ్‌ఫాస్ట్ ఏర్పాట్లు, వైద్య సేవలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపుకలెక్టర్ ఎస్.మోహన్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి కేవీవీ.రవికుమార్, అదనపు ఎస్పీ పి.రాములు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బడ్జెట్‌కు నిరసన

పాలమూరులో ధర్నా చేస్తున్న రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 9: రైతు వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆల్ ట్రేడ్ యూనియన్, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 9 నుంచి 14వ తేదీ వరకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ నిరసన ప్రదర్శనలు చేపడతామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని, కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశాన్ని తాకట్టు పెడ్తుందని మండిపడారు. ప్రజలు ప్రజాస్వామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మోహన్, లక్ష్మయ్య, రాంమోహన్, రాములు పాల్గొన్నారు.

కేంద్రం విధానాలపై ఉద్యమిద్దాం

నారాయణపేట, ఆగస్టు 9: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు కాశీనాథ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మిక, కర్షక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

- జిల్లా వ్యాప్తంగా నాగదేవతకు పూజలు చేసిన మహిళలు
- పలు ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం

మక్తల్, ఆగస్టు 9: నాగుల పంచమిని పురస్కరించుకొని శుక్రవారం మహిళలు నాగదేవతకు పూజలు చేసి, పుట్టలో పాలు పోశారు. వివిధ ఆలయాలను దర్శించుకున్నారు. శ్రావణమాసంలో వచ్చిన తొలిపండుగ కావడంతో భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. మక్తల్ మండలంలో మహిళలు అతి పురాతన నాగేశ్వరస్వామి ఆలయం, యాదవనగర్‌లోని తిరుమలాయ చెరువు కట్టవద్ద నాగుల వద్ద, వీరభద్రస్వామి, ఆంజనేయస్వామి, కనకాపరమేశ్వరి ఆలయాల్లో నాగదేవతలకు పూజలు చేశారు. కంకణాలు ధరించి, పుట్టలో నూలు బియ్యం, పండ్లు నైవేద్యంగా సమర్పించి ఆరాధించారు. అలాగే పట్టణంలోని యాదవనగర్ నాగుల వద్ద యువకుల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఆగస్టు 9 : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమిని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలంయలో నాగులపుట్టకు భక్తులు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, ఆగస్టు 9: మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శుక్రవారం నాగుల చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగదేవతల చుట్టూ ప్రదక్షిణలు చేసి, నైవేద్యం పెట్టారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేటరూరల్,ఆగస్టు 9: పేట మండలంలోని సింగారం, జాజాపూర్, కోటకొండ, కొల్లంపల్లి, అప్పిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమిని ఘనంగా జరుపుకొన్నారు.

పాలమూరు ఎల్లమ్మగుడిలో పూజలు చేస్తున్న మహిళలు

మక్తల్ : యాదవనగర్ నాగుల వద్ద పూజలు చేస్తున్న మహిళలు

మరికల్‌లో..

మరికల్ , ఆగస్టు 9: పాత కుర్వగేరిలో గల శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయం వద్ద, పోచమ్మ గుడి వద్ద నాగదేవతకు మహిళలు పాలుపోసి మొక్కు చెల్లించారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, ఆగస్టు 9: నాగుల పంచమిని జడ్చర్ల పట్టణంతో పాటు మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. బంగారుమైసమ్మ ఆలయంలో నాగదేవతకు పూజలు చేశారు. పాతబజార్ శివాలయంలో శివుడికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

పాలమూరులో..

పాలమూరు, ఆగస్టు 9 : పట్టణంలో నాగుల పంచమి పురస్కరించుకొని మహిళలు నాగులకు పాలుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

జాజాపూర్‌లో..

దేవరకద్రలో పాలు పోస్తున్న భక్తులు

ఊట్కూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

మక్తల్‌లో పట్టణంలో..

మహిళల హత్య కేసులో యావజ్జీవ శిక్షరద్దు

- కిందికోర్టు తీర్పును రద్దుచేసిన హైకోర్టు
- కోడూరుకు చెందిన వ్యక్తికి ఊరట

హైదరాబాద్, ఆగస్టు 9 (నమస్తే తెలంగాణ): మహిళల హత్య కేసులో నిందితుడికి కింది కోర్టు విధించిన యావజ్జీవ శిక్షను హైకోర్టు రద్దు చేసింది. హత్య కేసులో దొరికిన వ్యక్తి పలువురు మహిళల హత్యకు పాల్పడ్డారంటూ ప్రాసిక్యూషన్ ఆధారంగా కింది కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. సాక్ష్యాధారాల ప్రాతిపదికపై కాకుండా నైతిక సాక్ష్యాధారాలను ప్రామాణికంగా తీసుకోవడాన్ని తప్పుపట్టింది. మహబూబ్‌నగర్ జిల్లా కోడూరుకు చెందిన ఆటోడ్రైవర్ వడ్డే రాజుకు కింది కోర్టు విధించిన శిక్షను రద్దు చేసింది. సందేహాలకు ఆస్కారం లేకుండా నేరారోపణలకు సాక్ష్యాధారాలు ముఖ్యమని ప్రాసిక్యూషన్‌కు చెప్పింది. చట్ట ప్రకారం అనుమతించని రీతిలో ఇచ్చిన వాంగ్మూలాన్ని ఆధారంగా చేసుకుని 2015లో కింది కోర్టు విధించిన శిక్ష చెల్లదని తేల్చింది. ఈ తీర్పుతో పదేళ్ల తర్వాత నిందితుడు జైలు నుంచి విడుదల కానున్నారు. 2014ఏప్రిల్ 28న అప్పాయపల్లి సరిహద్దులో శాంతమ్మ అనే మహిళ మృతదేహాన్ని కనుగొన్నారు. అది తన తల్లిదేనని కొడుకు నిర్ధారించాడు. అదే ఏడాది జూన్ 25న పోలీసులు వడ్డె రాజును పట్టుకుని పంచనామా నిర్వహించారు. శాంతమ్మ కాలిపట్టీలు, ఇతర నగలు, మోటారు సైకిలును అతని నుంచి స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అవి తన తల్లివేనని కుమారుడు గుర్తించాడు. పోలీసుల విచారణలో తాను పలువురు మహిళల హత్య కేసులో పాల్గొన్నట్లు నిందితుడు వడ్డె రాజు అంగీకరిస్తూ వాంగ్మూలం ఇచ్చాడు. దీనిపై పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ అదనపు సెషన్స్ జడ్జి నిందితుడికి యావజ్జీవ శిక్ష విధించారు. నగదు చోరీ, రెండేళ్లు సాక్ష్యాలు ధ్వంసం కేసులో మరో మూడేళ్లు జైలు శిక్ష విధించారు. ఈతీర్పును వడ్డె రాజు హైకోర్టులో సవాల్ చేశాడు. క్రిమినల్ అప్పీల్ పిటిషన్ ను అనుమతిస్తూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. తల్లి మృతదేహాన్ని ఎప్పుడు కనుగొన్నాడో కుమారుడు చెప్పడం లేదు. హైదరాబాద్‌లో ఉన్న తనకు 2014మే 7న తల్లి చనిపోయినట్లు తెలిసిందని కొడుకు పోలీసులకు చెప్పాడు. దీనికితోడు ఇంక్వెస్ట్ రిపోర్టులో కూడా కొడుకు పేరు లేదు. మే 7న శాంతమ్మ చనిపోయినట్లు తెలుసుకున్నట్లు చెప్పగా, ఏప్రిల్ 20న మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పడం వాస్తవం లేదు. పోలీసులు 2014 సెప్టెంబర్ 20న పంచనామా నిర్వహించినప్పుడు శాంతమ్మ కాలిపట్టీలను గుర్తించినట్లు చెప్పారు. మరో సందర్భంగా నిందితుడిని జూన్ 25న పట్టుకున్నప్పుడే శాంతమ్మ కాలిపట్టీలను గుర్తించామనడం సరికాదు. ఇందులో వాస్తవం లేదు. ప్రాసిక్యూషన్‌లో లోపాలు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయి. సందేహాలకు తావిస్తున్నాయి. సాక్ష్యాలు పొంతన లేకుండా ఉన్నాయి. శరద్ బిర్జిచంద్ సరా వర్సెస్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు పేర్కొన్న ఐదు సూత్రాల ఉత్తర్వులకు వ్యతిరేకం. కేవలం నిందితుడు అంగీకరించాడని చెప్పి సీరియల్ కిల్లర్‌గా నిర్ధారించి యావజ్జీవ శిక్ష విధించడం చెల్లదని తీర్పులో పేర్కొంది.

మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఇబ్బందుల్లేకుండా రుణమాఫీ ఇవ్వండి

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, ఆగస్టు 9 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీని బ్యాంకు మేనేజర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రుణమాఫీని ఇవ్వాలని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌ను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే భూత్పూర్‌కు వచ్చిన సమయంలో నేరుగా బ్యాంకుకు వెళ్లారు. బ్యాంకులో మేనేజర్ లోకేష్‌రెడ్డిని కలిసి రైతుల రుణమాఫీకి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొదటివిడతలో 765 మంది రైతులకు గాను రూ.4కోట్ల,24లక్షలు, రెండవ విడతలో 781మంది రైతులకు గాను రూ.4కోట్ల,75లక్షల మాఫీ వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ డీఏను విడుదల చేయాలి

ఊట్కూర్, ఆగస్టు 9: ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ డీఏను విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, కోశాధికారి కిశోర్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వ రశీదులు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, కృష్ణ, హెచ్‌ఎం మాధవి పాల్గొన్నారు.

మట్టిమిద్దె నేలమట్టం

మక్తల్, ఆగస్టు 9: నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మక్తల్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో మట్టిమిద్దె నేలమట్టమైంది. శుక్రవారం ఉదయం వినాయకనగర్‌లోని బేసుకొన్ శాంతకళకు చెందిన ఇల్లు పూర్తిగా నేలమట్టమవడంతో వారికి గూడు లేకుండా పోయింది. కూలిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

మూడోరోజు న్యాయవాదుల విధుల బహిష్కరణ

జడ్చర్ల, ఆగస్టు 9: జడ్చర్ల కోర్టు న్యాయవాదుల విధుల బహిష్కరణ మూడో రోజు కూడా కొనసాగించారు. శుక్రవారం కోర్టు వద్ద నిరసనకు దిగారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కొంకల జంగయ్య మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలుచేయాలని డిమాండ్ చ